



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 13 అక్టోబర్ 2025 పేజీలు 11


## డీసీసీ చీఫ్ పదవికి...

# ఫుల్ డిమాండ్

- అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ
- రేస్‌లో సీనియర్ నాయకులు
- అధిష్టానం ఆశీస్సుల కోసం ముమ్మర యత్నాలు
- ఇప్పటి వరకు 12 మంది నేతల దరఖాస్తులు
- అత్యధికంగా 5 దరఖాస్తులు ఇబ్రహీంపట్నం నుండే



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12) : అధికారం కాంగ్రెస్‌లో సంస్థాగత సందడి మొదలైంది. జిల్లా కమిటీల కార్యవర్గాల ఎంపిక చేసేందుకు టీపీసీసీ కసరత్తు చేస్తోంది. డీసీసీ అధ్యక్ష పదవికి పోటీ పడే వారిని నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఇప్పటికే మూడు అసెంబ్లీ స్థానాల నుంచి 12 మంది పార్టీ నేతలు డీసీసీ పదవి కోసం దరఖాస్తు చేసుకున్నారు. మిగత అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి దరఖాస్తు చేసేందుకు పార్టీ సీనియర్ నాయకులు రంగం సిద్ధం చేసుకున్నారు. స్థానిక సంస్థలు ఎన్నికలు వాయిదా పడటంతో పార్టీ సంస్థాగత ఎన్నికలను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధిష్టానం భావిస్తోంది. అయితే పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పార్టీ పదువులపై నాయకులు ఆశతో ఉన్నారు. జిల్లా నుంచి ఐదుగురు పేర్లు అక్టోబరు 15వ తేదీలోగా అధిష్టానానికి పంపించనుంది. దీంతో రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో సందడి నెలకొంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కాలం దగ్గర పడుతున్నా మార్కెట్ కమిటీ పదువులు, కార్పొరేషన్ చైర్మన్లు మినహా పార్టీ పదవులు లేకపోగా స్థానిక సంస్థల పదువులు కూడా లేక కాంగ్రెస్ శ్రేణులు డీలా పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుల్లో ఉత్సాహం నింపే విధంగా పార్టీ సంస్థాగతంగా కమిటీ నియామకం అధిస్టానం కసరత్తు ప్రారంభించింది.

**డీసీసీ రేసులో...**

స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడటంతో త్వరగా జిల్లా కార్యవర్గం పూర్తి చేయాలని కాంగ్రెస్ అధిస్టానం భావిస్తోంది. జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తులు స్వీకరించి అధిష్టానానికి నివేధిక పంపించే ప్రక్రియ ముందుకు వచ్చింది. పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పదవులు కూడా గౌరవంగా ఉంటుందని అనేక మంది అశావహులు ముందుకు వస్తున్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులకు అధ్యక్ష పదవి కట్టబెట్టేందుకు అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. డీసీసీ పదవి కోసం తీవ్రపోటీ నెలకొంది. ఇప్పటికే

మిగతా 2లో

హరితహారం ఉద్దేశ్యాన్ని...

# మరిచారా..?



- మున్సిపల్ అధికారులు నాటడం, విద్యుత్ అధికారులు నరకడం!
- ప్రజాధనం వృథా అవుతోందంటూ మండిపడుతున్న ప్రజలు

మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12) : మండలంలోని పలు గ్రామాల్లో గత రెండు రోజులుగా విద్యుత్ శాఖ అధికారులు రోడ్డు పక్కన ఉన్న చెట్ల కొమ్మలను నరికి వేస్తున్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా కొన్ని సంవత్సరాల క్రితం ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అధికారులు విద్యుత్ వైర్ల కింద మొక్కలు నాటగా అవి ఇప్పుడు పెద్ద చెట్లుగా పెరిగి విద్యుత్ తీగలను తాకే స్థితికి వచ్చాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా, చెట్ల కొమ్మలు విరిగి వైర్లపై పడకుండా ఉండేందుకు విద్యుత్ శాఖ అధికారులు ఈ చర్య చేపట్టినట్లు సమాచారం. మునిరాబాద్-పూడూరు రహదారి వెంబడి ఉన్న చెట్ల కొమ్మలన్నీ నరికివేయగా, డబిల్‌పూర్ గ్రామం నుండి డబిల్‌పూర్ చౌరస్తా వరకు, అలాగే రవల్‌కోల్ చివరస్తా నుండి లోకేష్ కంపెనీ వరకు ఉన్న 11 కెవి విద్యుత్ వైర్ల కింద చెట్ల కొమ్మలను కూడా నరికి వేయించారు. అయితే, "మొక్కలు నాటిన తర్వాత మళ్లీ ఎందుకు నరుకుతున్నారు?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు విద్యుత్ వైర్ల కింద మొక్కలు నాటడం ఎందుకని, ఆ పనికీ ప్రజా ధనం ఖర్చు చేయడం, ఇప్పుడు విద్యుత్ అధికారులు అవే మొక్కలను నరకడానికి మళ్లీ ప్రజాధనమే వాడడం ఏ మేరకు సబబు అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇకనైనా పరస్పర సమన్వయంతో పనిచేసి హరితహారం కార్యక్రమాన్ని భవిష్యత్ తరాల ప్రయోజనం దృష్ట్యా సక్రమంగా అమలు చేయాలి, ప్రజాధనం వృథా కాకుండా చూడాలని కోరుతున్నారు.

## చుక్కల మందుకు చక్కటి స్పందన



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న హెల్త్ డైరెక్టర్ రవీంద్రనాయక్

- పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన హెల్త్ డైరెక్టర్ రవీంద్రనాయక్
- తొలి రోజు 1,551 కేంద్రాల్లో 3,16,282 మంది పిల్లలకు పోలియో చుక్కలు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమానికి మొదటి రోజు ఆదివారం జిల్లాలో చక్కటి స్పందన లభించింది. అధికారులు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో చుక్కల వేసే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడ జాగీర్‌లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జిల్లా

మిగతా 2లో

## పారదర్శకంగా డీసీసీ చీఫ్ ఎన్నిక

- రోజుకు రెండు బ్లాక్‌ల చొప్పున సమావేశాలు
- నేడు చేవెళ్ల ముఖ్యనేతలతో భేటీ
- పది రోజుల్లో ప్రక్రియ పూర్తి చేస్తాం
- ఏఐసీసీ జిల్లా పరిశీలకులు, ఎంపిసి. రాబర్ట్ బ్రూస్



మాట్లాడుతున్న ఏఐసీసీ జిల్లా పరిశీలకులు, ఎంపి సి. రాబర్ట్ బ్రూస్

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12) : ప్రజాస్వామ్యబద్ధంగా పారదర్శకంగా డీసీసీ అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని ఏఐసీసీ జిల్లా పరిశీలకులు, ఎంపి సి. రాబర్ట్ బ్రూస్ అన్నారు. ఆదివారం గాంధిభవన్‌లో డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన, అందరికి ఆమోదయోగుడు, సమర్ధుడినే డీసీసీ చీఫ్‌గా ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ఇందుకోసం జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు సహా నామినేడెడ్ పోస్టుల చైర్మన్లు, పార్టీ జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి బ్లాక్ స్థాయి, మండల స్థాయి అధ్యక్షుల అభిప్రాయాలను తీసుకోనున్నట్లు తెలిపారు. మెజారిటీ సభ్యుల అభిప్రాయం మేరకే డీసీసీ అధ్యక్షుడిని ఎంపిక ఉంటుందన్నారు.

**నేడు చేవెళ్ల నేతలతో భేటీ..**

ఈనెల 13న చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటించి, ఉదయం ఎ-బ్లాక్, మధ్యాహ్నం బి-బ్లాక్ కేడర్‌తో సమావేశమై, వారి అభిప్రాయాలను సేకరించనున్నట్లు తెలిపారు. ఈ తర్వాత ఈనెల 16న శేరిలింగంపల్లి నియోజకవర్గం కేడర్‌తో భేటి కానున్నట్లు చెప్పారు. ఔత్సాహికులు స్వయంగా దరఖాస్తులను అందజేయవచ్చన్నారు. ఈ సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షుడు, పరిశీలక బృందం సభ్యుడు వినయ్‌రెడ్డి, కర్నే శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిన్నారుల భవిష్యత్తు కోసం

## రెండు చుక్కలే చాలు

**ఆరోగ్యభారత దిశగా అడుగులు : ఎంపీ ఈటల రాజేందర్**

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12) :** రెండు చుక్కలతో చిన్నారుల జీవితంలో ఆరోగ్యవంతమైన భవిష్యత్తు నిర్మించవచ్చని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీ ఈటల రాజేందర్ చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేయడం ద్వారా టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,.. "పోలియోతో బాధపడే

మిగతా 2లో



చిన్నారికి చుక్కల మందు వేస్తున్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల

# డీసీసీ చీఫ్ పదవికి... ఫుల్ డిమాండ్

***మొదటిపేజీ తరువాయి...*** 12 మంది దరఖాస్తు చేస్తున్నారు. అత్యధికంగా 5 దరఖాస్తులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండే ఉన్నాయి. అలాగే మహేశ్వరం నియోజకవర్గం నుంచి 4, చేవెళ్ల నియోజకవర్గం నుంచి ముగ్గురు నేతలు డీసీసీ కోసం దరకాస్తు చేసుకున్నారు. ఇబ్రహీంపట్నం నుంచి యూత్ కాంగ్రెస్ నేత బొక్క చెన్నారెడ్డి, మాజీ జడ్పీటీసీ మహిపాల్, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఉన్నారు. అదేధంగా మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పార్టీ సీనియర్ నేత దేప భాస్కర్ రెడ్డి డీసీసీ పీఠంపై అశలు పెట్టుకున్నారు. ఈయనతో పాటు జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డితో పాటు పలువురు నేతలున్నారు. అలాగే ఎల్బీనగర్ నుంచి నాగోల్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాజిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి పదవిని ఆశిస్తున్నారు. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీంభరత్‌తో పాటు పీసీసీ సభ్యుడు గౌరీ సతీష్ పదవి ఆశిస్తున్నవారిలో ఉన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్‌తో సహా మరి కొందరు డీసీసీ పీఠాన్ని దక్కించుకోవాలని చూస్తున్నారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డికి టీయుఎఫ్ ఐడీడి చైర్మన్ పదవిని అధిష్టానం కట్టబెట్టింది. అవకాశం ఇస్తే మరోసారి డీసీసీ సార్యథ్య బాధ్యతలను కొనసాగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంటున్నారు.

# చుక్కల మందుకు చక్కటి స్పందన



***మొదటిపేజీ తరువాయి...*** వైద్యాధికారి డాక్టర్ కె. లలితాదేవి ఆధ్వర్యంలో హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా 290 జిల్లాలో, మన రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, హనుమకొండ జిల్లాలో పోలియో నిర్మూలన ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

***పోలియో రహిత సమాజం కోసం : జిల్లా వైద్యాధికారి డాక్టర్ లిలితాదేవి***

పోలియో రహిత సమాజం కోసం అందరం కృషి చేద్దామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ లిలితాదేవి అన్నారు. పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడారు. పిల్లలకు అంగ వైకల్యం ఏర్పడకుండా ప్రభుత్వం ప్రతి ఏటా రెండు విడుతల పోలియో చుక్కలు వేస్తుందన్నారు. ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసిరిగా చుక్కలు వేయించాల్సిన బాధ్యత ప్రతి తల్లి దండ్రిపైనే ఉందని తెలిపారు. ఆదివారం చుక్కలు వేయించకుంటే సోమ, మంగళ, బుధ వారాల్లో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి చుక్కలు వేస్తారని చెప్పారు.

తొలి రోజు 3,16,282 పిల్లలకు పోలియో చుక్కలుజిల్లాలో ఐదేళ్లలోపు 4,20,911 మంది చిన్నారులకు చుక్కలు వేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి రోజు 1551 కేంద్రాల్లో 3,16,282 మంది చిన్నారులకు చుక్కలు వేశారు. కేద్రాల్లో పోలియో చుక్కలు వేశారు. 155 మంది రూట్ సూపర్‌వైజర్లు, 6,204 మంది బూత్ టీమ్ మెంబర్లు విధుల్లో పాల్గొన్నారు. బస్టేషన్లు, మెట్రో స్టేషన్లు, ఎయిర్‌పోర్టు, ప్రధాన కూడళ్లలో పోలియో చుక్కలు కేంద్రాలను ఏర్పాటు చేసి 0-5 ఏళ్లలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేశారు. జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మమమ్మద్ షఫీయోద్దీన్, డీపీవో ఎన్‌హెచ్‌ఎం మహమ్మద్ అక్రమ్, ఎంపిహెచ్‌ఈవో మహమ్మద్ సాజిత్ అలీ, నార్సింగి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సత్య రత్న, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్తు కోసం రెండు చుక్కలే చాలు

***మొదటిపేజీ తరువాయి...*** చిన్నారుల సంఖ్య ను పూర్తిగా నిర్మూలించడమే మన లక్ష్యం. ఈ రెండు చుక్కల టీకా చిన్నారిని జీవితాంతం అంగవైకల్యం నుంచి కాపాడుతుంది. తల్లిదండ్రులు చిన్నపిల్లల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చూపకూడదు. పుట్టిన బిడ్డ నుండి ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిం చాలి," అని ఆయన సూచించారు. అలాగే, ప్రభుత్వం ప్రతీ ఏడాది దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తుందని, ఇందులో ఆరోగ్య, మున్సిపల్, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయం తో పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రతి ఇంటికి పోలియో బృందాలు చేరి టీకాలు వేయడమే కాకుండా, ఇంటి బయట ఉన్న చిన్నారులు కూడా మిగలకుండా చూడాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, నాయకులు సతీష్, శివాజీ, తూముకుంట మున్సిపల్ వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, ఆఎన్ఎంలు, ఆరోగ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు. టీకా కార్యక్రమాన్ని మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో ఒకే సమయానికి ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. తల్లిదండ్రులు పోలియో టీకా వేయించడం ద్వారా సమాజంలో ఆరోగ్య సురక్షిత వాతావరణం ఏర్పడుతుందని, ఇది భారతదేశం పూర్తిగా పోలియోరహిత దేశంగా నిలిచే దిశగా కీలక అడుగుగా ఎంపీ పేర్కొన్నారు.

# పొలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**రొండు చుక్కలు నిండు ప్రాణానికి,,,కార్యక్రమంలో పుటిపాటి రాజేశ్ కుమార్**

చార్మినార్, మేజర్ న్యూస్: ప్రతి 5 ఏళ్లలోపు చిన్నారికి తల్లిదండ్రులు పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం నిర్మించాలని బహదూర్ పురా కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారంనాడు బహదూర్పురా నియోజకవర్గం దూద్ బౌలి శాంతి నికేతన్ హై స్కూల్ లో రొండు చుక్కలు నిండు ప్రాణానికి అనే నినాదం తో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు ఆయన పోలియో చుక్కలు వేశారు.

# మన దేశంలో రైతులను కోటీశ్వరులను చేయడమే ప్రధాని మోదీ లక్ష్యం

**▸▸ ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన పథకంను ప్రారంభించిన నరేంద్ర మోడీ. ▸▸ దేశవ్యాప్తంగా 100 జిల్లాల్లో అమలు కు 24000 వేల కోట్లతో 2025-2026 నుంచి ఆరు సంవత్సరములకు గాను మూడు దశలలో అమలు. ▸▸ మన తెలంగాణలోని జిల్లాలు నారాయణపేట, నాగర్ కర్నూలు, జోగులాంబ గద్వాల, జనగామ జిల్లాలను ఎంపిక చేశారు. ▸▸ హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు మచ్చ సుధాకర్ రావు.**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:12): మండల కేంద్రంలోని ఆర్యసమాజం లో ఆదివారం నాడు ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు మచ్చ సుధాకర్ రావు మాట్లాడుతూ దేశప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రైతులకు ఎంతో ఆదాయం రావాలని ప్రతిష్టాత్మకంగా తీసుకు. న్నారు అని ఆయన అన్నారు ఆ పథకం పేరు ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన శాస్త్రీయ వ్యవసాయం అభివృద్ది అనే పథకం ను ప్రారంభించి నారని సుధాకర్ రావు తెలిపారు. భారత దేశం లో నీ రైతుల ఆదాయం పెంచడం కోసం మోడీ ఆశయమని ఆయన తెలిపారు. దేశంలోని వెనుకబడిన జిల్లాల్లో 100 జిల్లాలను మొదటి విడత గాఎంపిక చేశారని ఆయన అన్నారు. మన ఉమ్మడి పాలమూరు జిల్లాలో నీ నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల లను ఎంపిక చేసిన మన పాలమూరు ఎం పి. డీ. కె. అరుణ మ్మ చొరవతో ఈ ముడుజిళ్ళలను ఎంపిక చేశారు అని ఆయన అన్నారు.%అ%. ఈ పథకం ద్వారా రైతులకు వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయాభివృద్ధి కి పెద్ద ఎత్తున లాభాలు రావడం జరుగుతుంది అని ఆయన అన్నారు. ఈ పథకం ద్వారా 1.7 కోట్లమంది రైతులకు నేరుగా ప్రయోజనము చెందుతారని ఆయన అన్నారు. రైతులకు సులభమైన వ్యవసాయ రుణ సదుపాయం, విత్తనాలు, ఎరువు లు తదితర సాదుపాయలు ఈ పథకం ద్వారా రైతులకు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఏదిఏమైనా నరేంద్ర మోడీ రైతే రాజు కావాలని ఆయన కోరిక మేరకు ఆయన ఈ పథకంపి .ఎం. ధన ధాన్య కృషి యోజన పథకం ను తెచ్చి అమలు చేస్తున్న కృషిని రాష్ట్ర రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సుప్రీం జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై జరిగిన దాడి అమానుషం

**దాడికి పాల్పడ్డ నిందితున్ని కఠినంగా శిక్షించాలి - మూలి మహేష్**



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12): సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడిని ఖండిస్తూ మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ యాచారం మండల అధ్యక్షుడు మూలి మహేష్ మాదిగ మాట్లాడుతూ... గావాయ్ పై దాడి ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని, దాడి చేసిన న్యాయవాది రాకేష్ కిషోర్ పై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. మనువాద అహంకారంతో చట్టాన్ని సైతం లెక్కచేయడం లేదని, చట్టాలను పాటించే న్యాయవాదే ఇలా చట్ట వ్యతిరేక పనులు చేస్తుంటే, సనాతన ధర్మం నమ్ముకుని, మనువాదాన్ని ఆవహించుకున్న ప్రజల పరిస్థితి ఊహించడమే కష్టంగా ఉందని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలకు రాజ్యాంగపరమైన కఠిన శిక్షలు అమలు చేస్తేనే ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం వస్తుందని వివరించారు. గవాయిపై దాడిని ఉద్దేశించి దేశవ్యాప్తంగా 10 రోజులుగా నిర్వహిస్తున్న నిరసన ఉద్యమ కార్యచరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నల్ల జెండాలతో నిరసన ఆందోళన కార్యక్రమాలు, అక్టోబర్ 13 చలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, 17 న యాచారం మండల్ కార్యాలయం ముట్టడి, 22 న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ యాచార మండల ఉపాధ్యక్షుడు మంద లింగం, మండల ప్రధాన కార్యదర్శి కందుకూరు కొండల్, యాచారం గ్రామ శాఖ అధ్యక్షుడు మస్కు మహేందర్ , చింతపట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు కోంద్ర శంకర్,వి హెచ్ పి ఎస్ చింతపట్ల గ్రామ శాఖ అధ్యక్షులు చెక్క రమేష్ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు గోల్కొండ ప్రసాద్, కుంటి శంకర్ ,సొట్ట వంశీ, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆఫిల్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(అక్టోబర్ 12) :గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతలన్ని నీటితో నిండి జలమయమయ్యాయి.ఈ నేపథ్యంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాసబ్ చెరువు నిండి అలుగు పారడంతో లోతట్టు ప్రాంతమయిన ఆపిల్ కాలనీలోని ఇండ్లకు నీరు చేరి కాలనీవాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, బొక్క వంశీధర్ రెడ్డి లు అన్నారు.సుమారు ఐదు సంవత్సరాల నుంచి మాసబ్ చెరువు అలుగు నీటితో ఆఫిల్ కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని,ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆదివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తుర్కయంజాల్ కమీషనర్, ఇరిగేషన్ అధికారులను,ఈ యొక్క కాలువకు అంచనాలను సిద్ధం చేయమని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నాయిని చెన్నారెడ్డి, ఉపాధ్యక్షుడు వీరప్ప నాయక్, కాలనీ వాసులు తూముకుంట సుధాకర్ రెడ్డి, జగన్ మోహన్ రావు, సత్యనారాయణ, నిరంజన్, పాండురంగా రెడ్డి, శివరామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12): ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న బిఎంసి కమిషనర్ తో పాటు ఎం ఎం సి కార్పొరేటర్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం విజయవంతంగా నిర్వహించబడింది. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీఎంసీ కమిషనర్ పి. సరస్వతి స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..పోలియో నిర్మూలనలో ప్రతి తల్లిదండ్రి పాత్ర కీలకం అన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి అని సూచించారు.అదేవిధంగా మీర్ పేట్ 39వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాదరి సురేఖ రమేష్ కూడ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, ఆమె మాట్లాడారు.. పిల్లల భవిష్యత్ ఆరోగ్యం కోసం ఈ రెండు చుక్కలు ఎంతో విలువైనవి. ప్రతి తల్లిదండ్రి తమ బాధ్యతగా దీనిని తీసుకోవాలి" అని తెలిపారు.ఈకార్యక్రమంలో ఏఎన్ఎం కవిత, హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజల సహకారంతో పోలియో రహిత సమాజం నిర్మాణం సాధ్యమని అధికారులు పేర్కొన్నారు.

# విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దు

● కొడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ

**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 12):** కొడంగల్‌కు మంజూరైన మెడికల్, సమీకృత గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దని కొడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ లక్ష్మీనారాయణగుప్త, కో కన్వీనర్‌లు జీ.సురేశ్‌కుమార్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, శాంత కుమార్, ఎస్ఎం.గౌసన్, నవాజ్, రమేశ్‌బాబు అన్నారు. ఆదివారం కొడంగల్ పట్టణంలోని రెడ్డి బసిరెడ్డి ఫంక్షన్ హాలులో విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దని వివిధ రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన, వ్యాపారస్థులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి శివారులో నిర్మించ తలపెట్టిన మెడికల్ కళాశాల, పాత కొడంగల్‌లో సమీకృత గురు కులాలను లగచర్లకు తరలించడంలో ఆంతార్యం ఏంటో అన్నారు. మెడికల్ కళాశాలకు భూ సేకరణ చేపట్టి ఇతర ప్రాంతాలకు ఎందుకు తరలిస్తున్నారో అధికారులు, ప్రభుత్వం ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా



గెలుపొందిన రేవంత్‌రెడ్డి సీఎం హోదాలో ఉండటంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావించినా.. విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలిస్తే ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతుం దన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పునరా లోచించి ఈ ప్రాంతం నుంచి విద్యాసంస్థలు తరలివెళ్లకుండా చూడాలన్నారు. అనంతరం కొడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యచరణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్ లక్ష్మీనారాయణగుప్త మాట్లాడుతూ తనను కన్వీనర్‌గా ఎన్నుకోవడంతో ధన్యవాదాలు తెలిపారు. విద్యాసంస్థలు తరలి వెళ్లకుండా స్థానికంగా ఏర్పాటు చేసేందుకు కమిటీ సహకారంతో కార్యాచరణను రూపోందిస్తామన్నారు.

## ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



కొండాపూర్ ,మేజర్ న్యూస్ : నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో మేలని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి డివిజన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లింగంపల్లి విలేజ్ బస్తీ దావఖానాలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ లలిత దేవితో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు.సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పోలియో మహమ్మారిపై చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించి విజయం సాధించాలన్నారు. అంగవైకల్యాన్ని పూర్తిగా నివారించి, చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుదామన్నారు.

## ఈనెల 15వ తేదినుంచి దివ్య జ్యోతి ఆడియో–వీడియో శబరిమల మహా పాదయాత్ర కార్యక్రమం ప్రారంభం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దివ్యజ్యోతి ఆడియో వీడియో శబరిమల మహా పాదయాత్ర కార్యక్రమం ఈనెల 15వ తేదినుంచి నవంబరు,21వ తేదివరకు స్వర్గీయ డి. వేణుగోపాల్ గురుస్వామి ఆశీస్సులతో ఈ మహా యాత్రను నానక్‌రాంగూడలోని శ్రీ రంగనాథస్వామి దేవాలయంనుంచి ఈనెల 15వ తేదిన ఉదయం 7.00 గంటలకు ప్రారంభం అవుతుందని,ఈ కార్యక్రమం గురుస్వాములు ముత్యంరెడ్డి గురుస్వామి,పెట్రోల్ రాజు గురుస్వామిల ఆధ్వర్యంలో కొనసాగుతుందని, ఈ మహా పాదయాత్రలో పలువురు గురు స్వాములు ఇతర స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని ముత్యంరెడ్డి గురుస్వామి, పెట్రోల్ రాజు గురుస్వాములు తెలిపారు. 38 రోజులపాటు కొనసాగే శబరిమల మహా పాదయాత్రలో ప్రతి రోజు పగలు,రాత్రి కల్పి 30 నుంచి 40 కిలో మీటర్లలోపు పాదయాత్రను చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

● కాలం మారినా స్నేహం మాత్రం మారలేదు కొల్తూరు జడ్‌పీహెచ్ఎస్ 2001-02 బ్యాచ్ విద్యార్థులు మధుర జ్ఞాపకాలలో...

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్, 12):** కాలం మారినా ఆప్యాయత తగ్గదనే నానుడిని నిజం చేస్తూ, మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొల్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్‌పీహెచ్ఎస్) 2001–02 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. పాత స్నేహితులు, గురువులు మళ్లీ ఒకే వేదికపై కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగణం నవ్వులతో, జ్ఞాపకాలతో మార్మోగింది. చిన్ననాటి మిత్రులను చూసిన ఆనందంతో పూర్వ విద్యార్థుల కళ్లలో సంతోషభాష్పాలు మెదిలాయి.

సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు తమ బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ, పాఠశాల రోజుల



స్మృతులను నెమరువేసుకున్నారు. గురువులను చూసిన ఆనందం హృదయాలను తడిపింది. వారు పాఠశాలలో గడిపిన మధుర క్షణాలను మళ్లీ అనుభవిస్తూ, నవ్వులు పూయించారు.

పూర్వ విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. తమ శిష్యుల విజయాలను చూసి ఆచార్యులు గర్వంగా భావించారు. విద్యార్థులు మాట్లాడుతూ "మన జీవితానికి పునాది వేసింది ఈ పాఠశాలే... గురువులు చూపిన మార్గమే మనకు మార్గదర్శనం అయింది" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. పాత స్నేహాలను తలుచుకుంటూ మధుర జ్ఞాపకాలతో నిండిన ఈ ఆత్మీయ సమ్మేళనం మరపురానిదిగా నిలిచింది.

# ప్రారంభమైన శ్రీ లక్ష్మీనరసింహా స్వామి చతుర్థ వార్షిక బ్రహ్మోత్సవాలు ..



### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే...

**పరిగి. మేజర్ న్యూస్ (అక్టోబర్ 12):** పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవాలయం చతుర్థ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉదయం 9-00 గంటలకు వేదస్వస్తి, యాగశాల ప్రవేశం, విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవచనం, దీక్షా ధారణ, ఋత్విక్కరణము, మృత్సంగ్రహణం, అంకురార్పణ, అఖండ దీపారాధన, అగ్ని ప్రతిష్ఠ, హెూమం, ధ్వజారోహణం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగము. సాయంకాలం 5-00 గంటలకు వేద స్వస్తి, ద్వారతోరణపూజ, హెూమం నిర్వహించారు.

**బ్రహ్మోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే.....**
పరిగి పట్టణంలో ప్రారంభమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం పరిగి నియోజక వర్గం ఎమ్మెల్యే టీఆర్ఆర్, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# తుల్జా భవానీమాత అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

▶▶ రాబోవు రోజుల్లో కొల్కులపల్లి నుండి రాజీవ్‌నగర్‌తాండకు బిటిరోడ్డు నిర్మించి తీరుతాం ▶▶ దేశం కొరకు ప్రాణాలర్పించిన రాజీవ్‌గాంధీ పేరును తాండకు పెట్టుకోవడం ఆనందకరం ▶▶ రాజీవ్‌నగర్ తుల్జాభవానీ విగ్రహప్రతిష్టాపణోత్సవంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి







మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 12): తుల్జాభవానీ మాత అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. దేశం కొరకు ప్రాణాలర్పించిన దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ పేరును తాండకు నామకరణం చేసుకొని ముందుకు సాగుతుండడం ఆనందంగా వుందని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతి పరిధిలోని రాజీవ్‌నగర్‌తాండలో ఏఎమ్‌సి మాజీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి దంపతుల సొంత నిధులు 10లక్షల రూపాయల నిధులతో నిర్మితమైన తుల్జాభవానీ ఆలయంలో ఆదివారం విగ్రహప్రతిష్టాపణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి, మాడ్గుల మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయకమిటి సభ్యులు, ఉత్సవ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి, కలకొండ మాజీ సర్పంచ్‌లు భట్టు అనురాధరెడ్డి, గౌర్రె రవీందర్‌రెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, ఏఎమ్‌సి డైరెక్టర్లు పల్లె జంగయ్యగౌడ్, జెల్ల రమేష్‌గౌడ్ తదితరులను తలపాగ, గిరిజన సంప్రదాయ అలంకరణలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ ఎంతో అభిమానంతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలందరికి మేలు చేకూర్చేందుకు శాయశక్తులా కృషిచేస్తున్నట్లు తెలిపారు. తనకు ఇంకా మూడేండ్ల పదవీకాలం ఉందని, ఇప్పటికే రాజీవ్‌నగర్‌తాండకు బిటి రోడ్డు ఆవశ్యకతను ఏఎమ్‌సి మాజీ చైర్మన్ తనదృష్టికి తెచ్చారని, రాబోవు రోజుల్లో కొల్కులపల్లి శివాలయం నుండి కొంత మేర సిసి రోడ్డుతో పాటు రాజీవ్‌నగర్ తాండ వరకు బిటిరోడ్డు నిర్మించి తీరుతామని హామి ఇచ్చారు. రాజీవ్‌నగర్‌తాండకు బిటిరోడ్డు తో పాటు ఇక్కడి ప్రజల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి, కలకొండ మాజీ సర్పంచ్‌లు భట్టు అనురాధరెడ్డి, గౌర్రె రవీందర్‌రెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి ఆలయకమిటి తదితరులతో కలిసి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొల్కులపల్లి మాజీ ఎంపిటిసి మొగుతాల అలివేలుపర్వతాలుగౌడ్, గుడితాండ కాంగ్రెస్ నాయకులు కాట్రావత్ సురేష్‌నాయక్, సాగర్, కొల్కులపల్లి యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్‌తో పాటు ఆలయకమిటి సభ్యులు, తాండవాసులు మేరావత్ రమేష్‌నాయక్, బిక్కునాయక్, మంగ్యా,నర్సింహ్మానాయక్, హన్నూనాయక్, లాలుప్రసాద్‌నాయక్,మేరావత్ సంతోష్‌నాయక్, మత్రునాయక్, సూర్యనాయక్, మేగ్యనాయక్, చందర్‌నాయక్, శివరాంనాయక్, మట్యా, తుల్చానాయక్, మోతిలాల్, మున్నానాయక్, సోమ్లానాయక్, గోపాల్‌నాయక్, గాంగ్యనాయక్, గోప్యనాయక్, దుగ్రియా నాయక్, శివశంకర్‌నాయక్, నాన్కు, మారోనీ, చిట్టి, శాంతి, లక్ష్మి వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి





కందుకూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12): పోలియో రహిత సమాజం కోసం చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని రంగారెడ్డి జిల్లా ఉప వైద్యాధికారి గీత అన్నారు. పోలియో ఉప జాతీయ ఇమ్మునైజేషన్ కార్యక్రమం-2025 లో భాగంగా ఆదివారం పోలియో కేంద్రాలు, కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు అంగవైకల్యం సంభవించకుండా ప్రభుత్వం ప్రతి ఏటా రెండు విడతలు పోలియో చుక్కలు వేస్తుందన్నారు. ఐదేళ్లలోపు పిల్లలకు చుక్కలు వేయించాల్సిన బాధ్యత ప్రతి తల్లి తండ్రి పైన ఉందన్నారు.చిన్నారులకు చుక్కలు వేయించనివారు సోమ, మంగళ, బుధవారాల్లో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి వేస్తారన్నారని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యలతో పాటు రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి మండల వైద్యాదికారి ఉమేరా సుల్తానా ను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 27 ( హ్యాబిటేషన్స్ తో కలిపి) గ్రామాలలోని 22 పోలియో బూతులలో 4129 మంది 0- 05 సంవత్సరంల వయసు పిల్లలకు గాను ఆదివారం 3806 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. మరియు హైరిస్క్ ఏరియాలో అనగా పౌల్ట్రీ ఫార్మ్, ఇటుక బట్టీల ప్రదేశాలలోనే పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేశారు. మొదటి రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 92.17% పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి పేర్కొన్నారు. రేపు, ఎల్లుండి పోలియో బూత్ సభ్యులు ఇంటింటిని సందర్శించి మిగిలిపోయిన పిల్లలందరికీ పోలియో చుక్కలు అందే విధంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రఫీక్ , డిపిఎమ్ఓ సుదర్శన్, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశలు, అంగన్వాడి టీచర్లు, పాల్గొన్నారు.

## పిల్లల సంపూర్ణ ఆరోగ్యం రెండు చుక్కలతో



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12): తల్లిదండ్రులు బాధ్యతగా వహించి తమ పిల్లలకు రెండు చుక్కల పోలియో డ్రాప్స్ వేయించి, చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యానికి కృషి చేయాలని బడంగ్ పేట్ మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం మామిడిపల్లి రంగనాయకుల కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తల్లిదండ్రులందరూ తమ ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. మూడు రోజులపాటు వైద్య సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని, తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూర్ గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే కృషి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 12): ఆలూర్ గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే కాలె యాదయ్య అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆలూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ గోపులారం యాదమ్మపోచయ్య, మాజీ సర్పంచ్ అనంతరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి.యాదిరెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు రూ.10లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామంలో నెలకొన్న ఒక్కక్క సమస్యలు ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో ప్రతి వార్డులో అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్డు పనులు చేపడుతామన్నారు. ఎమ్మెల్యేతో మరిన్ని పనులు మంజూరు చేయించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెస్కారి రాజు, తలారి రాజు, జి.అశోక్, సునీల్‌కుమార్, సుదర్శన్, సిహెచ్ శంకరయ్య, సీహెచ్ నర్సింలు, ఆనందం, రుక్కయ్య, సిహెచ్.జంగయ్య, సిహెచ్.బాలరాజ్, చెట్టుకింది శ్రీనివాస్, ప్రశాంత్, పొట్ట వెంకటేష్, బర్ల బుచ్చయ్య, సోలిపేట రాజు, చెనిగల్ల మహేందర్ తదితరులు ఉన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి : రాజు గొల్లూరి



మహేశ్వరం,మేజర్‌న్యూస్( అక్టోబరు 12): పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు గొల్లూరి అన్నారు. ఆదివారం మండలంలోని చిన్నతూప్రా గ్రామంలో పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు మాట్లాడుతూ.. చిన్న పిల్లలలో వచ్చే అంగవైకల్య నివారణకి పోలియో చుక్కలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.5 సంవత్సరాల లోపు ప్రతి పిల్లవాడికి పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో రహిత సమాజం నిర్మాణం చేయొచ్చని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, అంగన్వాడి ఆయా బాలమ్మ , ఆశా వర్కర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పరిగికి 400 కెవి సబ్ స్టేషన్ మంజూరు...

## డాక్టర్ టి. రాంమ్మోహన్ రెడ్డి...



పరిగి లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ టిరాం మోహన్ రెడ్డి.

పరిగి.మేజర్ న్యూస్ (అక్టోబర్ 12).పరిగికి 400 కెవి సబ్ స్టేషన్ మంజురైనట్లు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాంమ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం పరిగి ఎమ్మెల్యే నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరు అయినటువంటి 400 కెవి సబ్ స్టేషన్ ను గత బిఆరెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ఇప్పటి వరకు పనులు కాలేకపోయాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రంగాపూర్ వద్ద 400 కెవి సబ్ స్టేషన్ మంజూరు అయ్యి స్థల సేకరణ గురించి ఆర్డర్ రావడం జరిగిందన్నారు. గతంలో సీఎంగా కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నపుడు పరిగికి తన అభ్యర్థన మేరకు 400 కెవి మంజూరు చేసిటువంటి విషయాని గుర్తు చేశారు.సుమారు 400 కోట్లతో 400 కెవి సబ్ స్టేషన్ నిర్మిస్తారని తెలిపారు. త్వరలో ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా 220 కెవి సబ్ స్టేషన్ వద్ద మరో 8 సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అధికారులు స్థల సేకరణ గురించి పని చేస్తున్నారని పేర్కొన్నారు. పరిగి నియోజకవర్గంలో ఇప్పటికే 220 కెవి సబ్ స్టేషన్‌తో పాటు సోలార్, విండ్ లాంటి విద్యుత్ ఉత్పాదకత కేంద్రాలుగా ఉండి పరిగి ప్రాంతం విద్యుత్ ఉత్పత్తికి కేంద్రంగా భవిష్యత్తులో నిలుస్తుందన్నారు. కిస్టాపూర్, తిరుమల పూర్, గండీడ్, చౌదర్ పల్లి, లో 132 కెవి సబ్ స్టేషన్ల శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. గట్టుపల్లి, పూడూరు మండలం, నస్కల్ పరిగి మండలం, గూడూరు దోమ మండలం, కొత్తపల్లి తాండ చౌడపూర్ మండలం, జాఫర్ పల్లి మండలం పరిగి, గోవిందాపూర్ పరిగి మండలం, రుసుంపల్లి, గడిర్యాల్ (పగిడ్యాల్) పైన పేర్కొన్న 6 సబ్ స్టేషన్ లు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృధి చేస్తుందని గుర్తు చేశారు. 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మరియు రుణమాఫీ రైతు భరోసా లాంటి పథకాలు అందిస్తూ ప్రభుత్వం సంక్షేమం వైపు నడిపిస్తుంది అని తెలిపారు. అదేవిధంగా రేషన్ కార్డులు సన్న బియ్యం తో పేదల కడుపులు నింపుతుందని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని ఎలాంటి పోరాటమైన చేసి 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశు రాం రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, జనరల్ సెక్రెటరీ హనుమంతు ముదిరాజ్, బ్లాక్ బి అధ్యక్షులు భరత్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, సీనియర్ నాయకులు చిన్న నరసింహులు, అక్బర్, సర్వర్, టౌర్య నాయక్, ఆనంద్, ఖదీర్, వెంకటేష్, రమేష్, సాయిరాం, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో 18న తాండూరు బంద్‌కు పిలుపు

- ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా శాంతి యుతంగా నిర్వహిస్తాం
- అన్నీ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల మద్దతుకోరుతాం
- వ్యాపార వేత్తలు, విద్యా సంస్థలు సహకరించాలి
- బీసీ సంఘం నేత రాజ్ కుమార్ వెల్లడి




**తాండూరు మేజర్ న్యూస్ :(అక్టోబర్ 12)** స్థానిక సంస్థలల్లో 42శా తం బీసీ రిజర్వేషన్‌లపై హైకోర్టు విధించిన స్టే ఆర్డర్ నువ్యతిరేకిస్తూ ఈ నెల 18వ తేదీ శనివారం నాడు రాష్ట్ర బంద్ కు బీసీ సంఘం పిలుపు ఇచ్చింది బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మరియు రాజ్య సభ సభ్యులైన ఆర్. కృష్ణ య్య పిలుపు మేరకు తాండూరు లో కూడా బంద్ కు పిలుపు ఇచ్చినట్లు జాతీయ బీసీ సంఘం కార్య వర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ ఆదివారం నాడు పేర్కొన్నారు ఇక్కడ బీసీ సంఘం నేతలు సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజ్ కుమార్ పేర్కొన్నారు ఈ బంద్‌ను శాంతి యుతంగా నిర్వహిస్తాం అని. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగనివ్వం అని పేర్కొన్నారు. ఇందుకు గాను అన్నీ రాజకీయ పార్టీలతో పాటు, ప్రజా సంఘాల మద్దతుకోరుతాం అని అన్నారు అందుకు గాను వ్యాపారస్థులు, విద్యా సంస్థల వారు సహకరించాలి అని రాజ్ కుమార్ కోరారు బీసీ ల హక్కుల సాధన కొరకు నిరంతరం పోరాటం చేస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు సయ్యద్ షకూర్, జిల్లా బీసీ నాయకులు గడ్డం వెంకటేష్, మహిళా అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి విజయలక్ష్మి ,సోషల్ మీడియా ఇంచార్జ్ బసవరాజ్ , పెద్దెముల్ మండల్ యూత్ ప్రెసిడెంట్ నవీన్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణ, నాయి బ్రాహ్మణ సమాజ అధ్యక్షులు పరమేష్, ముదిరాజ్ యువజన సంఘం కార్యదర్శి రాము ముదిరాజ్, బీసీ యువ నాయకులు సురేష్, శ్రీశైలం, రాజు, దస్తప్ప , పాండు ,గిర్జాపురం రమేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12)**
ఇందిరమ్మ పథకంలో భాగంగా కుల్కచర్ల మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో నిర్మించినఓ ఇంటిని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇందుకు సంబంధించి విడతల వారీగా లబ్ధిదారుకు డబ్బులు అందడంతో పనులు పూర్తి చేయించింది. గృహ ప్రవేశ వేడుకకు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే హాజిపల్లికి వెళ్లారు. మండలంలో తొలి ఇంటిని ప్రారంభించినట్లు తెలిపారు. గూడు లేని నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా విడతలవారీగా డబ్బులు జమ చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రతి చిన్నారికి తప్పనిసరిగా

# పోలియో చుక్కలు వేయాలి

### మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్ పిలుపు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12) :** పిల్లలు పోలియో బారిన పడకుండా ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయాలని కొర్రెముల మాజీ సర్పంచ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు.పోచారం మున్సిపాలిటీ పరిధిలోని కొర్రెముల గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. చిన్నారికి చుక్కల మందు వేయడం ద్వారా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలి. పిల్లల ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ చైతన్యంగా ముందుకు రావాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు దయ్యాల ఆంజనేయులు, నాయకులు పశుమాల బాలరాజ్, అంగన్వాడీ టీచర్లు లక్ష్మీ, టీ. రాజేశ్వరి, ఆశా వర్కర్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య ఆలయానికి భూమి పూజ



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాపసింగారంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి కాటమయ్య ఆలయ నిర్మాణానికి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బద్ధం కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని, భక్తులు, దాతలు సహకరించాలని కోరారు. ఆలయ నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘ నాయకులు, గ్రామస్థులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12)** యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలో ఆదివారం లక్కీ దాబాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత ఏదో ఒక రంగంలో అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, బ్లాకటు అధ్యక్షుడు భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, నిర్వాహకుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్క.. చిన్నారులకు ఆరోగ్య రక్ష

▶▶ మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి ▶▶ ఆరుట్ల పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ దీప్తి ప్రియాంక

▶▶ నేడు, రేపు కూడా కొనసాగనున్న పోలియో చుక్కల కార్యక్రమం





మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12) : చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి సంపూర్ణ ఆరోగ్యానికి రక్షణ కవచంగా ఉంటుందని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, ఆరుట్ల పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ దీప్తి ప్రియాంక అన్నారు. ప్రభుత్వ వైద్య శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా నోములలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, ఆరుట్లలో డాక్టర్ దీప్తి ప్రియాంక పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో రెండు చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరంలోపు చిన్నారులకు అందరికీ పల్స్ పోలియో తప్పనిసరిగా వేయించాలన్నారు. గతంలో పోలియో చుక్కల వినియోగం అంతగా లేని కాలంలో చిన్నతనంలోనే పిల్లలకు పోలియో వ్యాధి సోకి అంగవైకల్యానికి గరుయ్యేవారన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. నేటి పిల్లలే రేపటి భావిభారత పౌరులని, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటే దేశ భవిష్యత్తు ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. నేడు, రేపు కూడా పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ మాన్విత రెడ్డి, సూపరింటెండ్ సతీష్, వెంకట్ రెడ్డి, ఏఎన్ఎం స్వప్న, అంగన్వాడీ టీచర్ లక్ష్మీ, ఆశ వర్కర్ నవనీత తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ధనవంతులను చేయడమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యం

**– బిజేపి మండలాధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి**



కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 12): రైతులను ధనవంతులను చేయడమే ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్ష్యమని కొందుర్గు బిజేపి మండలాధ్యక్షులు సి లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. మండల పరిధిలోని గంగన్నగూడలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ వ్యవసాయ అభివృద్ధి, రైతుల ఆదాయాన్ని పెంచడం, దేశంలోని వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయ మౌలిక సదుపాయాల పెంపుదల కోసం ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనను శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారని తెలిపారు. ఈ పథకంలో వ్యవసాయ ఉత్పాదకత పెంపు, పంటల్లో వైవిధ్యం, పర్యావరణ అనుకూల వ్యవసాయ విధానాల అమలు, రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించడం, సాగునీరును నిల్వ చేసుకోవడం, రైతుల రుణాలు తదితర అనుసంధాన మౌలిక వసతుల కల్పన, 24వేల కోట్ల బడ్జెట్‌తో 2025–26 నుంచి ఆరు సంవత్సరాలకు మూడు దశల్లో దేశవ్యాప్తంగా 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ పథకం ద్వారా నేరుగా దేశంలోని 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం, శ్రీసత్యసాయి, అల్లూరి సీతారామరాజు, అన్నమయ్య జిల్లాలు ఎంపిక అయ్యాయని, అలాగే తెలంగాణ రాష్ట్రంలోని జనగామ, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, నాగర్‌కర్నూల్ జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనలో నారాయణపేట, గద్వాల్, నాగర్‌కర్నూల్ జిల్లాల ఎంపిక కోసం కృషి చేసిన పాలమూరు ఎంపి డికే అరుణమ్మకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విలేకరుల సమావేశంలో గ్రామస్థులు తూంపల్లి సత్యనారాయణ రెడ్డి, పత్తి శ్రీనివాస్, యాదయ్య, మధు, గట్టెపల్లి గోపాల్, ఎల్లయ్య, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన నిరుడు శేఖర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12)కాలనీ అభివృద్ధి కోసం కాలనీవాసులంతా ఏకంగా ముందుకు వచ్చి అభివృద్ధి పరచుకోవడం అభినందనీయమని కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ బండ్లగూడ కార్పొరేషన్ బిజెపి సీనియర్ నాయకుడు నిరుడు శేఖర్ ముదిరాజ్ వెల్లడించారు. ఆదివారం కిస్మత్పూర్ శ్రీకృష్ణ కాలనీ అసోసియేషన్ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ ను కలిసి కమిటీ హాల్ నిర్మాణం కోసం సహకరించాలని కోరారు. అందుకు ఆయన స్పందించి కమిటీ హాల్ నిర్మాణం కోసం లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ భద్రత కోసం కాలనీ లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కాలనీలో పచ్చదనాన్ని పెంపొందించాలని అలాగే భూగర్భ జలాలను ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు నేరడు శేఖర్ ముదిరాజ్ కు కృతజ్ఞతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బాబురావు ఉపాధ్యక్షులు లింగరాజు, గోవింద్, కృష్ణ రావు, కోశాధికారి రామకృష్ణ సభ్యులు వెంకటేశ్వర్లు,రమేష్ గౌడ్, జి రమేష్, దాల్ నాయుడు,చంద్ర శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో ఘనంగా గ్యార్మీ షరీఫ్ వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12) ఆమనగల్లు పట్టణంలో ఆదివారం ముస్లిం సోదరులు గ్యార్మీ షరీఫ్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యార్మీ జెండా తో పట్టణంలోని ప్రధాన వీధులలో ఊరేగింపు నిర్వహించారు.వేడుకలలో భాగంగా మౌలాలి పహాడ్ దర్గా సమీపంలోని గౌసే పాక్ చిల్లా వద్ద ప్రత్యేక ప్రార్థనలు, దువా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మత గురువు హజ్రత్ సయ్యద్ జహీరుద్దీన్ షా ఖాద్రి, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## నిండు జీవితానికి పోలియో చుక్కలు : సామేల్ రాజ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోబరు 12): పిల్లల బంగారు భవిష్యత్ కోసం ,నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో అవసరమని బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సామేల్ రాజ్ అన్నారు.ఆదివార తుక్కుగూడ మున్సిపాలిటీ మంఖల్‌లో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్ని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలియో రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమలలో అంగన్ వాడి టీచర్లు , ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని వాహనదారులపై చర్యలు తప్పవు

★వాహనాల తనిఖీలో కొత్తూర్ సి.ఐ నరసయ్య



కొత్తూర్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 12):ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించేవారు ఎంతటి వారైనా పోలీసుశాఖ ఉపేక్షించబోదని కొత్తూర్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరసయ్య అన్నారు. వాహనదారులంతా విధిగా నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాలు సాగించాలని ఆయన కోరారు. కొత్తూర్ మండల కేంద్రంలో ఆదివారం సి.ఐ నరసయ్య ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వాహనదారులు హెల్మెట్ లేకుండ వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి వారికి రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కల్పించారు.అదేవిధంగా వాహనాలకు సంబంధించి అన్ని ధృవపత్రాలు కలిగిఉండాలని, రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారులపై ప్రభుత్వం కఠినవైఖరి అవలంభించడంతో పాటు జరిమానాలు విధిస్తున్నట్లు సి.ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ, పోలీసు ఉద్యోగులు పాల్గొన్నారు.

## అభిరుచి రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఉప్పల వెంకటేష్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 12) : యువకులు స్వయం శక్తితో ముందుకు సాగుతూ స్వతాహగా వ్యాపారాలను సాగించాలని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్, స్థానిక మాజీ జడ్పిటీసి, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలోని షాద్‌నగర్ రోడ్డు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రక్కన ఏర్పాటు చేసిన అభిరుచి రెస్టారెంట్ ప్రారంబోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మెన్, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్ హాజరై రెస్టారెంటును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకర్, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ, మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, పాండుయాదవ్, నూకం వెంకటయ్య, అంజనేయులుగౌడ్, సత్తయ్య, ఈశ్వర్, కోర్ర కృష్ణనాయక్, మల్లేష్, వెంకటేష్‌యాదవ్,శ్రీనివాస్, సుధాకర్, రవినాయక్, మాజీ వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ నాయకునికి ఎమ్మెల్యే నివాళి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12) ఆమనగల్లు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు వర్కాల లక్ష్మయ్య కు ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దశదినకర్మ లో పాల్గొన్న ఎమ్మెల్యే మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మయ్య మృతి బాధాకరమన్నారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వస్పుల మానయ్య, నాయకులు కోట కృష్ణయ్య, సురేందర్ రెడ్డి, పులికంటి మైసయ్య, మెకానిక్ బాబా, మృతుని కుటుంబ సభ్యులు వర్కాల శ్రీను, పాండు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్య రక్షణ కోసం...
# ప్రతి తల్లిదండ్రి బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలి!

● సబ్ నేషనల్ పల్స్ పోలియో కార్యక్రమానికి ఉప్పల్‌లో ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, డా. ఉమా గౌరి లాంఛనప్రారంభం

● పోలియో వ్యాధి నిర్మూలనలో తెలంగాణ మరో అడుగు ముందుకేసింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఆదివారం సబ్ నేషనల్ పల్స్ పోలియో కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో ప్రతి తల్లిదండ్రి పాత్ర అత్యంత కీలకమని అధికారులు సూచించారు.





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్, 12):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సబ్ నేషనల్ పల్స్ పోలియో ప్రోగ్రాం ఆదివారం లాంఛనంగా ప్రారంభమైంది. ఉప్పల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. సీ. ఉమా గౌరి కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "పిల్లల ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్క తల్లిదండ్రి బాధ్యతతో వ్యవహరించాలి. పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి తల్లిదండ్రి తన పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి చుక్కలు వేయించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుంది," అని అన్నారు.

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. ఉమా గౌరి మాట్లాడుతూ, జిల్లాలో ఎవరూ మిగిలిపోకుండా ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమం కోసం 1125 పోలియో బూత్‌లు, 31 మొబైల్ టీములు, 31 ట్రాన్సిట్ టీములు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

జిల్లాలో మొత్తం 5,24,973 మంది ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలన్నది తమ లక్ష్యమని ఆమె తెలిపారు. మైగ్రెంట్ జనాభా పిల్లలు మరియు హై రిస్క్ ప్రాంతాల్లో ఉన్న చిన్నారులు కూడా చుక్కలు అందుకునేలా ప్రత్యేక మొబైల్ టీమ్స్‌ను మోహరించామని పేర్కొన్నారు.

ఆదివారం బూత్‌ల వద్ద చుక్కలు వేయించుకోని చిన్నారుల కోసం అక్టోబర్ 13 నుండి 15 వరకు మూడు రోజులపాటు వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నారు. కార్యక్రమం ముగిసే నాటికి జిల్లాలోని 100 శాతం పిల్లలకు పోలియో చుక్కలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని డిఎంహెచ్ఓ డా. సీ. ఉమా గౌరి తెలిపారు.

ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, ప్రోగ్రాం అధికారులు, ఇమ్యూనైజేషన్ టీమ్, వైద్యాధికారులు, పిహెచ్‌సి సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, నర్సింగ్ విద్యార్థులు, పారామెడికల్ సిబ్బంది, అంగన్వాడి, ఆశా కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి

● అలియా బాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్

**శామీర్ పేట,మేజర్ న్యూస్(అక్టోబర్,12):** ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు కొరకు తల్లిదండ్రులు పిల్లలు పుట్టినరోజు నుంచి ఐదేళ్ల లోపు ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్ అన్నారు.

ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని మజీద్ పూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో టీకాలు వేశారు. సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ తుంకి బిక్షపతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి శ్రీకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఏళ్ల మల్లేష్, మాజీ ఎంపిటిసి సరసం అశోక్ రెడ్డి, గిర్మాపూర్ నర్సింగరావు గౌడ్, కుడుముల వెంకటేష్, వైద్యులు ఆశ వర్కర్లు, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ సభ్యురాలు జి ధనవేని తదితరులు పాల్గొన్నారు.




# పోలియో నిర్మూలనలో అందరూ భాగస్వాములవ్వాలి

● ఎల్లంపేట మున్సిపాలిటీ రాజ బొల్లారం వార్డ్‌లో వార్డ్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి ప్రారంభించిన పోలియో చుక్కల కార్యక్రమం

**మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 12):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజ బొల్లారం వార్డ్ ఆఫీసులో ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమం లాంఛనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని వార్డ్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. పోలియో మహమ్మారిని సమాజం నుండి పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి తల్లిదండ్రి తన పిల్లలకు చుక్కలు వేయించడంలో బాధ్యతగా వ్యవహరించాలి," అని పిలుపునిచ్చారు."ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు రావాలి. పిల్లల ఆరోగ్యం దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉందని గుర్తించి, పోలియో చుక్కల ప్రాధాన్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి," అని సూచించారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ రాజశేఖర్, సిస్టమ్ ఆపరేటర్ జి. సురేష్, ఆశా వర్కర్ పాహిమునిస, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, వాటర్ మాన్ వెంకటేష్ చారి తదితరులు పాల్గొన్నారు.




# కాలనీలలో మౌలిక వసతులకు కృషి చేస్తాను

● మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



**శామీర్ పేట, మేజర్ న్యూస్, (అక్టోబర్12)** మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ ఏడవ వార్డులోని మౌలిక వసతులకు కృషి చేస్తానని మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏడో వార్డులోని కాలనీవాసులతో కలిసి వజ్రేష్ యాదవ్‌ను ఆయన నివాసంలో కలిసి ఏడవ వార్డులో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపాలని వినతిపత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన తోటకూర వజ్రేష్ యాదవ్ త్వరలోనే వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని కాలనీవాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజానికి అందరూ కృషి చేయాలి

: ఎంసీ పల్లి వైద్య అధికారి డాక్టర్. దమయంతి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్, 12): పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని మూడు చింతలపల్లి మండల వైద్యాధికారి దమయంతి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... మున్సిపాలిటీ పరిధిలో పరిధిలో రెండు రూట్లలో 21 బూతులు ఏర్పాటు చేశామని, మొత్తం గ్రామాలలో 3252 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కల పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ పద్మ, వైద్య సిబ్బంది ఉన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం

● భక్తి మార్గమే మానవుని సన్మార్గం వైపు నడిపిస్తుంది

● ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్, 12):** మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మురహరిపల్లి గ్రామంలో ఆదివారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. భక్తజనసందోహంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. పుష్పాలంకరణలతో, మంగళ వాయిద్యాల సవ్వడిలో జరిగిన కళ్యాణ వేడుకలు కన్నుల పండుగగా మారాయి. ఈ వేడుకల్లో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ, "భక్తి మార్గమే మానవుని సన్మార్గం వైపు నడిపిస్తుంది. గ్రామ దేవతల పట్ల భక్తి, విశ్వాసం సమాజంలో ఐక్యతను, ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# ఆదర్శయూత్ సేవలు అభినందనీయం. ఎంపీ. ఈటల రాజేందర్..

● ఘనంగా ఆదర్శయూత్ 25వ రజతోత్సవాలు..

● అలయ్ బలయ్ ఆత్మీయ పలకరింపులు

● ఆకట్టుకున్న ధూందాం. సాంస్కృతిక కార్యక్రమాలు.





**మేడిపల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11):**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ వినాయక నగర్లోని ఆదర్శ యూత్ అసోసియేషన్ 25వ వార్షికోత్సవ రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా మాల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్. అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తున్న ఆదర్శ యూత్ అందరికి ఆదర్శంగా నిలుస్తోందని అభినందించారు. యూత్ అసోసియేషన్ అంటే కేవలం పండుగలు నిర్వహించడమే కాకుండా సేవా కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని కొనియాడారు. ఆదర్శ్ యూత్ కార్యక్రమాలు ఇలాగే ముందుకు సాగాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా నిర్వహకులు వేదికపై అలాయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించి అతిథులను ఘనంగా సత్కరించారు. అనంత˘రం అక్కడ ఏర్పాటు చేసిన నవీన్ కళాబృందం దూందాం, సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ మహిళలు అత్యంత ఇష్టంగా చేసే బోనాలు, బతుకమ్మలతో పాటు పోతరాజులు విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి.. అనంతరం ఆదర్శ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మాట్లాడు తూ....పిలవగానే ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పీర్జాదిగూడ ప్రజల కోసం మా వంతు సహాయంగా సేవ చేయడానికి ఆదర్శ యూత్ అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు, ప్రముఖ సంఘ సేవకులు అంబర్పేట శంకర్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, మాజీ కార్పొరేటర్లు పాశం శశి రేఖ బుచ్చియాదవ్, హరిశంకర్ రెడ్డి, మదుసుధన్ రెడ్డి కేతవత్ సుభాష్నయక్, బండారి మంజుల రవీందర్, జావిద్ ఖాన్. ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి, తుళ్ల బిక్షపతి, చెరకు పెంటయ్య, మణిరాంనాయక్, బీర్ల శంకర్, పలుగుల శ్రీనివాస్. వినాయక్ నగర్ కాలనీ వాసులు, ఆదర్శ యూత్ యువకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వనమహోత్సవం పేరుకే..
# మొక్కలు మాత్రం కనిపించలేవు

● కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి విమర్శలు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12) :** వనమహోత్సవం పేరుకే పెట్టారు తప్ప పోచారం మున్సిపాలిటీ పరిధిలో ఒక్క మొక్క కూడా నాటకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి విమర్శించారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ యాదాద్రి పార్కు వద్ద ఆదివారం జమ్మి, వేప, పారిజాతం, కనుగ, పలు రకాల పండ్ల, పూల మొక్కలను స్థానికులతో కలిసి ఆయన నాటారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం వనమహోత్సవం పేరుతో కార్యక్రమాలు ప్రకటించినా.. మొక్కలు నాటడం, వాటి సంరక్షణపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి చక్కని ఉదాహరణ అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో హరితహారం పేరుతో ప్రతి సంవత్సరం ప్రతి వార్డులో పండగ వాతావరణంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరిగిందని, దాంతో ప్రాంతాల్లో పచ్చదనం పెరిగిందని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పాలనలో మొక్కలు నాటడమేకాక, నర్సరీల నిర్వహణపైనా శ్రద్ధ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలే చొరవ తీసుకుని తమ పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బవతి నర్సింహ, జితేందర్ నాయక్, కొంతం ఎట్టల్ రెడ్డి, బోయినీ జంగయ్య యాదవ్, లెక్కల రాఘవ రెడ్డి, వెంకటేష్ నాయక్, పొడుగు నర్సింహులు, యశ్వంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం నీడలో అక్రమాలు

● అనుమతులు లేకుండా చెట్లు నరికి రవాణా చేస్తున్న దుండగులు! ● రావల్‌కోల్‌లో పర్యావరణ ప్రేమికుడు ఫోటో తీసి బహిర్గతం అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 12):**
ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రావల్‌కోల్ గ్రామంలో చెట్ల అక్రమ నరికివేతకు దుండగులు తెగబడుతున్నారు. ఆదివారం ఉదయం ఎటువంటి అధికార అనుమతులు లేకుండా కొందరు వ్యక్తులు గ్రామ శివారు ప్రాంతంలో చెట్లను నరికి ట్రాక్టర్‌పై తరలిస్తున్న ఘటన వెలుగుచూసింది.రోడ్డుపై ప్రయాణిస్తున్న ఒక పర్యావరణ ప్రేమికుడు ఈ దృశ్యాలను ఫోటో తీశి పత్రికా ప్రతినిధులకు పంపించారు. ఆదివారం సెలవు రోజు కావడంతో అధికారులు అందుబాటులో లేని పరిస్థితిని ఉపయోగించుకుని దుండగులు చెట్లను నరికి అక్రమంగా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు తెలిపారు. స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ,... "హరితహారం పేరుతో ప్రభుత్వం చెట్లు నాటిస్తే, మరి కొందరు అక్రమంగా వాటిని నరికి లాభాలు పొందుతున్నారు. ఇది పర్యావరణానికి ప్రమాదం మాత్రమే కాకుండా ప్రజాధనానికి నష్టం కూడా" అని తీవ్రంగా విమర్శించారు.ప్రజలు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ,... ఇలాంటి అక్రమ నరికివేతలకు బాధ్యులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా నిరంతర పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి

● చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 12):** పోలియో రహిత సమాజం కోసం ఐదేళ్లలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. ఆదివారం చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ.... పోలియో రహిత సమాజం కోసం ఐదేళ్లలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించడం అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలని, చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి ఒక్కరు రెండు చుక్కలతో తమ పిల్లల ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి, బస్‌స్టేషన్ ఆవరణలో పోలియో చుక్కలు వేశారు. ఈకార్య క్రమంలో చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, వైద్యులు, ఆశావర్కర్లు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# పోలియో నిర్మూలనలో భాగస్వాములు కావాలి
# కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12) పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. ఆదివారం ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోలియో కేంద్రంలో ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలియో వ్యాధి నివారణకు పుట్టిన శిశువు మొదలు కొని 5 సంవత్సరాల లోపు చిన్నారులకు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో చుక్కలు వేయించడం తో దేశాన్ని పోలియో రహిత భారతంగా నిలబెట్టడంలో భాగస్వాములు అవుతారని తెలిపారు. పోలియో పూర్తిగా నిర్మూలించబడిన దేశంగా రూపుదిద్దుకోవడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించి భాగస్వాములు కావాలని కోరారు. పిల్లల భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలు తప్పనిసరి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిత విజయ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మానయ్య, నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీనివాసరావు, శివలింగం,గాజుల శీను,విజయ్ రాథోడ్, రామకృష్ణ,ఫరీద్, శీను నాయక్, మహేష్, సుక్క వెంకటయ్య, వైద్యులు మైమున, మంజులాదేవి, సి హెచ్ ఓ విజయలక్ష్మి, ఎంపిహెచ్ఈఓ తిరుపతి రెడ్డి, డిపిఎమ్ఓ లు చంద్రశేఖర్ రెడ్డి, రవికుమార్. సూపర్వైజర్ నాగేశ్వరి, ఏఎన్ఎం మాధవి,ఆశ వర్కర్లు. వైద్య సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనా దారులు సరైన పత్రాలు కలిగి ఉండాలి ఎస్సై



అమనగల్లులో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే

ఆమనగల్లు, మేజర్ న్యూస్, (అక్టోబర్ 12) పట్టణంలో ఆదివారం సాయంత్రం హైదరాబాద్, శ్రీశైలం జాతీయ రహదారిపై ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో వాహనాల ప్రత్యేక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించి పత్రాలను పరిశీలించి సరైన పత్రాలు లేని వాహనాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు వాహనదారులు తమ వెంట వాహనానికి సంబంధించిన ఆర్సి ,ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర అన్ని పత్రాలు ఉంచుకోవాలన్నారు అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన క్లాస్ మెట్స్



యాచారం, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 12): తమ తోటి చదువుకుని, తమ అరుదైన స్నేహం లో పాలుపంచుకున్న కుర్మిద్ద గ్రామస్థుడైన తమ స్నేహితుడు సురిగి శ్రీనివాస్ గౌడ్ అకాల మరణం తో కలత చెంది, బాదాప్త హృదయాలతో శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు అయిన క్లాస్ మెట్స్. ఆదివారం రోజు కుర్మిద్ద గ్రామంలో 2002 - 2003 శ్రీనివాస్ బ్యాచ్ మెట్స్ అందరు కలిసి తన కుటుంబానికి 1,25,000 నగదు అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ స్నేహితులు మాట్లాడుతూ... శ్రీనివాస్ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, ఎలాంటి కష్టమైనా క్లాస్ మెట్స్ అందరూ పాలుపంచుకుంటామని, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు దిగాలు చెందవద్దని భరోసా ఇచ్చారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:12): చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని గ్రామాల లో ఆదివారం నాడు ఉదయం పల్స్ పోలియో 0-5 సంవత్సరాల వయసు లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. మన పిల్లలకు పోలియో చుక్కలు వేసి బంగారు భవిష్యత్ ను అందిద్దాం....!. జిల్లేడు గ్రామ పంచాయతీ లో పల్స్ పోలియో కార్యక్రమములో మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మిది గడ్డ బాబు రావు పాల్గొని చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అలాగే గుఱ్ఱం పల్లి లో నీ గ్రామ పంచాయతీ లో పల్స్ పోలియో కార్యక్రమములో ఆ గ్రామ మాజీ సర్పంచ్ బండి నిర్మలా లక్ష్మి నారాయణ, గూడూరు పెద్ద రాంరెడ్డి లు పాల్గొని చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అంగన్వాడీ టీచర్ పి. పద్మా,ఆశా వర్కర్లు బి. జయమ్మ. ఎల్. రాములమ్మ, జిల్లేడు లో ఆశా వర్కర్లు ఎం. యాదమ్మ, అంగన్వాడీ టీచర్లు పి. పద్మా, అనీష్, శ్రీకాంత్, యాదయ్య ఆయా చిన్న పిల్లల తల్లులు పాల్గొన్నారు.

### పిల్లల బంగారు భవిష్యత్తు కోసం పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరి

### తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి



తుర్కయంజాల్,మేజర్ న్యూస్,( అక్టోబర్ 12) : పిల్లల బంగారు భవిష్యత్తు కోసం పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తుర్కయంజాల్ మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ వార్డు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరాల వయసు గల చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని, పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్‌లో డ్రైనేజీ సమస్యలు

**-"పరిశీలించిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి"**

**-"గత ప్రభుత్వ నిర్లక్ష్యమే నేటి దుస్థితికి కారణం.. రాఘవేందర్ రెడ్డి విమర్శ"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 24వ, 26వ డివిజన్లలో ఎం ఆర్ ఆర్ కాలనీ, శ్రీ సాయి ఓమ్స్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలను ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే ఈ కాలనీల దుస్థితికి కారణమన్నారు.

సబితా ఇంద్రారెడ్డి మంత్రి, ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధిపై కనీస దృష్టి సారించలేదు. డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ వంటి ప్రాథమిక పనులు కూడా చేపట్టలేదు, అని తీవ్రంగా విమర్శించారు.

ఇప్పుడు ఆ ప్రభుత్వమే మహేశ్వరం అభివృద్ధి జరగడం లేదని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు ఈ సత్యాన్ని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తున్నారు. మహేశ్వరం నిజమైన అభివృద్ధి కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమవుతుంది, అని రాఘవేందర్ రెడ్డి అన్నారు.డ్రైనేజీ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకునేందుకు ఈ విషయాన్ని మహేశ్వరం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, కమిషనర్ సరస్వతి దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు వెంకట చారి, మాధవరెడ్డి, తారాచంద్, వీరులాల్, వెంకట్రాం, మోహన్ నాయక్, శశికాంత్, వీరన్న, జనార్ధన్తో పాటు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో కార్స్ ఎక్స్ పో ప్రారంభం

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయ్యారు.**





బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లాపూర్లో కర్మన్‌ఘాట్ కూన్ హ్యుండాయి షోరూమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్స్ ఎక్స్ షో ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని, ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హ్యుందాయ్ కంపెనీ నూతన మోడల్ కార్లను ప్రజల ముందుకు తీసుకురావడం వినియోగదారులకు మంచి అవకాశంగా ఉంది. ఆధునిక సాంకేతికతతో రూపొందిన ఈ వాహనాలు ప్రజల అవసరాలను తీర్చడంలో సహాయపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొర్రా జగన్ రెడ్డి, హ్యుందాయ్ షో రూమ్ సిబ్బంది, జీ ఎం బ్రహ్మ, మనోజ్ బాతం, జునైడ్ అక్రమ్, తిరుమల్ రెడ్డి, శ్యామ్ సుందర్, రాజు, కృష్ణ శ్రావణి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.యాజమాన్యం పారిజాత నర్సింహారెడ్డి ని ఘనంగా శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

### మారుతి నగర్ కాలనీలో మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి పర్యటన



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12):కాలనీ సమస్యలు తెలుసుకున్న నాయకుడు మాజీ వైస్ చైర్మన్, త్వరితగతిన అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చిన చిగిరింత నరసింహారెడ్డి.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ పరిధిలోని మారుతి నగర్ కాలనీలో మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడి కాలనీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా

నరసింహారెడ్డి మాట్లాడుతూ... గతంలో కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసిన పనులను త్వరితగతిన ప్రారంభించేలా అధికారులను ఆదేశిస్తాను. ముందుగా డ్రైనేజీ పనులను పూర్తిచేసి, వెంటనే సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలనీ అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, కాలనీ సభ్యులు లింగం, వెంకటేశ్ గౌడ్, వెంకటేశ్ రమాదేవి, మహిళలు మరియు స్థానిక నివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మామిడిపల్లిలో ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

**"ప్రజాస్వామ్య రక్షణలో భాగంగా అవగాహన కల్పన"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12):బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ మామిడిపల్లి గ్రామంలో ఆదివారం ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం 12వ వార్డు అధ్యక్షుడు ఆదిలా జంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంలో గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రతి పౌరుడి మౌలిక హక్కు ఓటు చోరీ లాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పు అని తెలిపారు. ప్రజలు చైతన్యంతో ముందుకు వచ్చి ఈ విధమైన చర్యలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం అధ్యక్షుడు కుమార్, నాయకులు విజయ్, నరేందర్, కృష్ణ, బాలకృష్ణ, రాము, రాము నాయక్, రాంబాబు, బిక్షపతి తదితర యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సంతకాల సేకరణ ద్వారా ప్రజల్లో ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించడం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

### బడంగ్‌పేట్‌లో వాలి మార్ట్ ను ప్రారంభించిన అందెల శ్రీరాములు యాదవ్



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12): మహేశ్వరం నియో జకవర్గం లోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన వాలి మార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు హాజరై, ఫితా కత్తిరించి వాలి మార్ట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా యాజమాన్యం శ్రీరాములు ని ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..వాలి మార్ట్ వంటి వ్యాపార సంస్థలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, ప్రజలకు నాణ్యమైన వస్తువులు అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణా రెడ్డి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సైదులు తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## "రెండు చుక్కలు.. పోలియో రహిత సమాజం కోసం"



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడ గ్రామంలో పోలియో నిర్మూలన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రెండవ వార్డ్ ఆఫీసులో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రతి పిల్లవాడికి పోలియో టీకా చాలా ముఖ్యం. రెండు చుక్కలు చిన్నారులను పోలియో నుంచి రక్షించే కవచంలాంటివి అని పేర్కొన్నారు. రెండు పోలియో చుక్కలు నిండు జీవితానికి వెలుగు అన్నారు.రాఘవేందర్ రెడ్డి తల్లిదండ్రులను ఉద్దేశించి, 5 సంవత్సరాల లోపు ప్రతి బిడ్డకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. ప్రతి డోసు బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడే భరోసా అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దిండు శ్రీనివాస్ గౌడ్, తిరుమలేష్, విజయ్ తదితరులు పాల్గొని పోలియో నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించారు.ప్రజలు ముందుకు వచ్చి పోలియో చుక్కలు వేయించడంతో సమాజాన్ని పోలియో రహితం చేయడం మన అందరి బాధ్యత అని రాఘవేందర్ రెడ్డి అన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో మేము సైతం అంటూ ముందుకు వచ్చిన ప్రజా ప్రతినిధులు

గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12)ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో బారిన పడకుండా ప్రభుత్వం నిర్వహించిన పోలియో కార్యక్రమంలో తమ బాధ్యతగా భావించి గండిపేట్ మండలంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయించిన ప్రజాప్రతినిధులు.



గంధం గూడ అంగన్వాడి లో చిన్నారులకు పోలియో చుక్కలు వేయిస్తున్న బిజిఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ లు.



బైరాగి గూడ అంగన్వాడీ కేంద్రంలో నవజాత శిశువులకు పోలియో చుక్కలు వేస్తున్న మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్ లు.



హైదర్ షాకోట్ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న మాజీ కార్పొరేటర్ షాపూరం పుష్ప శ్రీనివాస్ రెడ్డి.



జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా నార్సింగి ప్రభుత్వ ఎంపీపీ ఎస్ స్కూల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న మాజీ కౌన్సిలర్ కె. ఉషారాణి.



జాతీయ పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన బ్యాగరీ విష్ణువర్ధన్ ధార వెంకటేష్ బక్కని సాయిలు.



పీరంచెరువు అంగన్వాడి కేంద్రంలో పల్స్ పోలియో చుక్కలు చిన్నారులకు వేసిన మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ షేక్ మక్బుల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దప్పు నరేష్ కుమార్.

వట్టి నాగులపల్లి వార్డు కార్యాలయం లో పోలియో చుక్కల కార్యక్రమంలో 2 వార్డ్ కంటెస్టెంట్ కౌన్సిలర్ రామేశ్వరం ప్రభావతి ప్రదీప్ లు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు.



## నిండు జీవితానికి రెండు చుక్కలు : బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 12) : చిన్నారుల్లో పోలియో వ్యాధి నిర్మూలణకు రెండు పల్స్ పోలియో చుక్కలు వారి జీవితానిన మర్చెస్తాయని తలకొండపల్లి, మాజీ ఎంపిపి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. నేషనల్ ఇమ్యూనైజేషన్ డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ఆదివారం వెల్‌జాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గోని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ చిన్నారుల్లో పోలియో వ్యాధి నివారణకు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పిఏసీఏస్ డైరెక్టర్ కటికల శేఖర్‌యాదవ్ పాల్గోని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, బిఆర్ఎస్ నాయకులు నూకం వెంకటయ్య, ఏన్‌ఎం సువర్ణ, ఎంఎల్‌హెచ్‌పి సంధ్య, మాజీ వార్డు సభ్యుడు విజయ్ కుమార్, రాజు, రాములు, యుగేందర్, సాయి, ఆశ వర్కర్లు కవిత, సరస్వతీ, అంగన్వాడీ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## పోలియో నివారణ కోసం తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి

### ★చిన్నారులకు పోలీయోచుక్కలు వేసిన కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 12): అంగవైకల్య నిర్మూళన ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలియో మహమ్మారిని నివారించేందుకు తల్లిదండ్రులంతా 5యేండ్ల లోపు తమ పిల్లలకు విధిగా పోలీయో చుక్కలు వేయించాలని కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి కోరారు. పోలియో నివారణ కొరకు తల్లిదండ్రులంతా బాధ్యత తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహ కూడలిలో ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ కేంద్రంలో పల్స్‌పోలియోను పురస్కరించుకొని ఆదివారం మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాల పరమేష్‌తో కలిసి చిన్నారులకు పోలియోచుక్కలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను వ్యాక్సినేషన్ కేంద్రాలకు తీసుకువెళ్లి పోలియో డ్రాప్స్ వేయించడం ద్వారా దేశాన్ని పోలియోరహిత భారతంగా నిలబెట్టడంలో భాగస్వాములు అవుతారని తెలిపారు. పోలియో పూర్తిగా నిర్మూలించబడిన దేశంగా భారతదేశం రూపుదిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. పిల్లల భవిష్యత్తుకు పోలియో చుక్కలు తప్పనిసరి అని, అంగన్వాడీ, ఆశా కార్యకర్తల పనితీరును ఈ సందర్భంగా లక్ష్మినర్సింహ్మారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వైద్య సిబ్బంది జల్కం నాగార్జున, రాయికంటి సురేష్,అహ్మద్, అంగన్వాడీ టీచర్లు భాగ్యమ్మ,యాదమ్మ ఆశా వర్కర్లు సబితా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి



కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 12): ప్రతి చిన్నారికి తప్పని సరిగా పోలియో చుక్కలను వేయించాలని కొందుర్గు మండల వైద్యాధికారిణి డాక్టర్ అమృతాజోసఫ్ కోరారు. ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమృతాజోసఫ్ మాట్లాడుతూ కొందుర్గు మండలాన్ని 5 రూట్లుగా విభజించి, మండలంలో 59 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మండలంలో 0 నుంచి 5 సంవత్సరాల్లోపు చిన్నారులు 7748 మంది ఉండగా, వారిలో 7231 మంది చిన్నారులకు పోలియో చుక్కలను వేయడం జరిగిందని తెలిపారు. కొందుర్గు మండలంలో మొత్తం 93 శాతం పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ అమృతాజోసఫ్ తెలిపారు. రాఘవులు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రజక ఆత్మీయ సమ్మేళనం



కందుకూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12): రజక ఆత్మీయ సమ్మేళనం రజక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సోమరాజు వెంకటేష్, కందుకూరు మండల అధ్యక్షుడు అక్కేనపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో పెద్దమ్మ దేవాలయం ఆవరణలో అలైబలై కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని రజకులు, రాష్ట్ర నాయకులు బొమ్మరాజు మల్లేష్, మండల నాయకులు బొమ్మరాజు రాజు, మండల నాయకులు శ్యామరాజు, కృష్ణ, సురేందర్, రాజు, వెంకటేష్, గణేష్, శంకరయ్య, శ్రీనివాస్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు చుక్కలు... అంగవైకల్యా నిర్మూలనకు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12): ఐదేళ్ల లోపు చిన్నారులకు రెండు చుక్కల పోలియో డ్రాప్స్ వేయించి, అంగవైకల్య నిర్మూలనకు కృషి చేయాలని జల్ పల్లి మున్సిపాలిటీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ అన్నారు. ఈ మేరకు ఆదివారం జల్ పల్లి, శ్రీరామ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పిల్లలకు అంగవైకల్యం సంభవించకుండా ప్రభుత్వం ప్రతి ఏటా రెండు విడతల పోలియో చుక్కలు వేస్తుందని అన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రి పైన ఉందన్నారు. ఆదివారం చుక్కలు వేయించని పిల్లలకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశ వర్కర్లు ఇంటింటికి తిరిగి చుక్కల మందు వేస్తారని, ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశ వర్కర్లు, జల్ పల్లి ఐఎన్ టియుసి అధ్యక్షులు నవీన్ గౌడ్,యంజల వినోద్ కుమార్, బుడుమల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు అదృశ్యం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12)ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని నుచ్చుగుట్ట తాండ కు చెందిన వృద్ధురాలు నేనావత్ రమ్లి (65) శనివారం అదృశ్యమైనట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఇంట్లో గొడవ జరగడంతో మనస్థాపానికి గురైన ఆమె ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయినట్లు ఆయన వివరించారు. ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఆమె కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

# రాజీవ్‌నగర్ తాండ వాసులను కుటుంబ సభ్యుల్లా చూసుకుంటున్నాము

▶▶ రూ.10లక్షల సొంత నిధులతో ఆలయ నిర్మాణం, విగ్రహాలు సమకూర్చిన ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డిలకు తాండవాసుల కృతజ్ఞతలు ▶▶ 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో పుట్టగడ్డతాండ నుండి రాజీవ్‌నగర్‌గా రూపాంతరం

▶▶ 20యేండ్లుగా తాండవాసులను మా కుటుంబసభ్యులుగా చూసుకుంటున్నాము : ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి







మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 12): మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతిలో గుట్టల మధ్య పూరిగుడిసెలతో ఉన్న పుట్టగడ్డతాండను 2005 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి దివంగత వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి, అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే దివంగత ఎడ్మ కిష్టారెడ్డిల సహకారంతో కొల్కులపల్లి గ్రామపంచాయతికి మార్పించడంతో పాటు ప్రభుత్వ స్థలంలో గిరిజనులందరి పక్కా ఇండ్లు మంజూరుచేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. పుట్టగడ్డతాండను దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ పేరుతో రాజీవ్‌నగర్ తాండగా నామకరణం చేసి గత 20యేండ్లుగా తాండవాసులను తమ సొంత కుటుంబసభ్యుల్లా చూసుకుంటూ వారి కష్టసుఖాల్లో భాగస్థులమవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతి పరిధిలోని రాజీవ్‌నగర్‌తాండలో గత మూడురోజులుగా కొనసాగిన తుల్జాభవానీమాత విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలు ఆదివారం ముగిశాయి. ముగింపు ఉత్సవాలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరుకాగా మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లి అధ్యక్షులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా ఉత్సవాల ముగింపులో భాగంగా ఆదివారం ఆలయ నిర్మాణదాత, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి దంపతులు, ఆలయ అర్చకులు మేరావత్ పంత్యానాయక్, ఆలయకమిటి సభ్యుల ఆధ్వర్యంలో వేదపండితులు మురుకుంట్ల శ్రీనివాస్‌శర్మ, మురుకుంట్ల వెంకటేశ్వర శర్మ, సాయిచరణ్ శర్మల మంత్రోచ్ఛరణల మధ్య తుల్జాభవానీ మాత విగ్రహ ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా 10లక్షల రూపాయల సొంత నిధులతో తమ తాండలో అమ్మవారి ఆలయ నిర్మాణానికి, ఉత్సవాల విజయవంతానికి సంపూర్ణ సహకారం అందించిన భట్టు కిషన్‌రెడ్డి, భట్టు అనురాధరెడ్డి దంపతులను ఆలయకమిటి సభ్యులు, తాండవాసులు ప్రత్యేక గిరిజన అలంకరణలతో పాటు శాలువాలు, తలపాగలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు, తాండవాసులు మేరావత్ రమేష్‌నాయక్, మేరావత్ సంతోష్‌నాయక్, మట్యా, తుల్చానాయక్, మోతిలాల్, మున్నానాయక్, సోమ్లానాయక్, గోపాల్‌నాయక్, బిక్కునాయక్, మంగ్యా, మత్రునాయక్, నర్సింహ్మానాయక్, హూన్నానాయక్, లాలుప్రసాద్‌నాయక్, సూర్యనాయక్, మేగ్యానాయక్, చందర్‌నాయక్, శివరాంనాయక్, గాంగ్యానాయక్, గోప్యానాయక్,దుగ్రియా నాయక్, శివశంకర్‌నాయక్, నాన్కు, శాంతి, లక్ష్మి మారోనీ, చిట్టి, తదితరులు పాల్గొన్నారు.

## పేద, మధ్యతరగతివర్గాలకు సిఎంఆర్ఎఫ్ వరం లాంటిది

– తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 12): ఆపద కాలంలో ఆర్థిక ఇబ్బందుల మూలంగా ఆధునిక వైద్యానికి నోచుకోని పేద, మధ్యతరగతివర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పాలక ప్రభుత్వాలు పేదల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చులు మంజూరుచేస్తుండడం హర్షణీయమన్నారు. మాడ్గుల మండలం అందుగుల గ్రామానికి చెందిన చిత్తాపురం రవీందర్‌జీ గతకొంత కాలంగా అనారోగ్యానికి గురై హైద్రాబాద్‌లో చికిత్స పొందగా ఆయనకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఖర్చుల నిమిత్తం 60వేల రూపాయలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరుచేసింది. ఈ మేరకు ఆదివారం అట్టి సిఎంఆర్ఎఫ్ చెక్కును గోలి శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తపురం అనిల్ గారికి అందించారు. ఈ కార్యక్రమంలో అందుగుల బిఆర్ఎస్ నాయకులు చిత్తాపురం అనిల్‌జీ, బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఐజాక్, చంద్రశేఖర్‌రెడ్డి, బొజ్జయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియోరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

– మాడ్గుల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మోహన్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 12): పోలియోరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని మాడ్గుల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ మోహన్ కోరారు. అంగవైకల్య నిర్మూళనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృతనిశ్చయంతో పనిచేస్తు న్నాయని, పల్స్‌పోలియో విజయవంతంలో తల్లిదండ్రులు పాల్గొని అప్పుడే పుట్టిన శిశువు నుండి 5యేండ్ల లోపు చిన్నారులందరికి విధిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. మాడ్గుల మండల కేంద్రంలో ఆదివారం పల్స్‌పోలియోను పురస్కరించుకొని డాక్టర్ మోహన్ వివిధ వాక్సినేషన్ కేంద్రాలను సందర్శించి వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలకు పలు సూచనలిచ్చి చిన్నారులకు పోలియో చుక్కల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా పిహెచ్‌సి పరిధిలో 2154 మంది చిన్నారులను గుర్తించగా తొలిరోజు ఆదివారం 2047 మందికి పోలియో చుక్కలు పంపిణీ చేసినట్లు డాక్టర్ మోహన్ తెలిపారు. అదేవిధంగా సోమవారంతో పాటు ఈనెల 14న వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ఇంకను మిగిలివున్న చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఇఓ దయాకర్‌గౌడ్, ల్యాబ్ టెక్నిషియన్ మనోహర్‌రెడ్డి, వైద్యసిబ్బంది అనుసూయ, జయమ్మ, గౌరి, ఎస్తేర్ రాణి, జయలత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో కాలం చెల్లిన బీర్ల విక్రయం

– ఆందోళన వ్యక్తం చేస్తున్న మద్యం ప్రియులు




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12) ఆమనగల్లు పట్టణంలోని షాద్నగర్ రోడ్డుపై ఉన్న అమరావతి వైన్స్ లో కాలం చెల్లిన బీర్లు విక్రయిస్తున్నట్లు మద్యం ప్రియులు తెలిపారు. శనివారం రాత్రి బీర్ల కొనుగోలు కోసం వెళ్లిన వారికి కాలం చెల్లిన బీర్లు అందించడంతో వాటిని తాగి తమ ఆరోగ్యం చెడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలం చెల్లిన మద్యాన్ని విక్రయించకుండా చర్యలు తీసుకొని మద్యం ప్రియుల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ విషయంపై వైన్స్ సిబ్బందిని ప్రశ్నించగా ఇలా తరచూ వస్తుంటాయని చెప్పి వాటిని తిరిగి తీసుకొని వేరే బీర్ల ను అందించినట్లు వారు వివరించారు. ఈ విషయంపై ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్య చౌహన్ ను వివరణ కోరగా ఇలా తరచూ జరుగుతుంటాయని అలాంటి వాటిని డిస్లరీ వారు తిరిగి తీసుకెళ్తారని వివరణ ఇచ్చారు.

## కేశంపేటలో భర్తను హత్య చేసిన భార్య





కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 12):
కేశంపేట మండల కేంద్రంలో భార్యే భర్తను హత్య చేసిన దారుణమైన సంఘటన శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. సీఐ నరహరి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కొప్పు కుమార్(35) అనే యువకుడు కూలీ పనులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తూన్నాడు. అతని భార్య మాధవి, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. కుమార్ రాత్రి వేళల్లో తాగిన మైకంలో భార్యతో తరుచూ గొడవ పడేవాడు. అదే విధంగా శనివారం రాత్రి కూడా భార్యభర్తలు గొడవపడి ఇంట్లో పడుకున్నారు. అర్ధరాత్రి సమయంలో మాధవి సిమెంట్ రాయితో పడుకున్న భర్త కుమార్ తలపై, ఛాతిపై కొట్టగా తీవ్ర రక్తగాయాలయ్యాయి. అక్కడే ఉన్న కుమారుడు సుశాంత్ ఏడుస్తూ నాన్నను కొట్టవద్దని తల్లిని బతిమిలాడిన వినకుండా కోపంతో భర్తను మాధవి కొట్టగా అపస్మారక స్థితిలో పడిపోయిన కుమార్‌ను ఎత్తుకెళ్లి ఇంటి ముందు నీటి సంపులో పడివేసింది. ఇంట్లో పడిన రక్తపు మరకలను తుడిచి బయటకు వెళ్లిపోయింది. నీటి సంపు వద్ద ఏడుస్తూ కూర్చున్న సుశాంత్‌ను గమనించిన కుమార్ అన్న జంగయ్య ఎందుకు ఏడుస్తున్నావని అడగ్గా జరిగిన విషయం మొత్తం చెప్పాడు. జంగయ్య సంపులో ఉన్న కుమార్‌ను చూడగా అప్పటికే చనిపోయినట్లు గుర్తించారు. ఈ విషయంపై కుమార్‌ను హత్య చేసిన అతని భార్య మాధవిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుని అన్న కొప్పు జంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు.

## బండ్లగూడ సర్కిల్ జాతీయ రహదారిపై మూత లేని మెయిన్ హోల్

★ఆదమరిస్తే వాహనదారుల ప్రాణాలకి ప్రమాదం ★నిద్రమత్తులో జలమండలి అధికారులు



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్12) బండ్లగూడ జాగిర్ సర్కిల్ సిగ్నల్ వద్దా (హెచ్‌ఎం డబ్ల్యు ఎస్ ఎస్) మంచినీటి మెయిన్ హోల్ మూత విరిగిపోయి ప్రమాదకర పరిస్థితుల్లో ఉంది. బీజాపూర్ జాతీయ రహదారి కావడంతో ఈ సర్కిల్లో నిత్యం వేలాదివాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. ముఖ్యంగా మూలమలుపుపై మెయిన్ హోల్ పై మూత లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ఏమాత్రం అప్రమత్తం లేకపోయినా. ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి. జాతీయ రహదారి ప్రధాన కూడలిలో మంచినీటి మెయిన్ హోల్ పై మూత లేక వారం రోజులు అవుతున్న. మరమ్మత్తులు చేయవలసిన జలమండలి అధికారులు నిద్రమత్తులో ఉన్నారని అధికారులపై వాహనదారులు మండిపడుతున్నారు. నిద్రమత్తుని వీడి వెంటనే మెయిన్ హోల్ పై మూతను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12) తిరుమల తిరుపతి శ్రీవారిని ఆదివారం విఐపి బ్రేక్ దర్శన సమయం లో ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షులు ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం, వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు కటకారి వేణుగోపాలు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.